## బ్రాండ్ ఫ్యాక్టరీ వస్త్ర దుకాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గంగుల



2 లో


# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం | 28 జులై, 2025 | పేజీలు :06


# వెలుతురు లేని అంబులెన్స్...

ప్రభుత్వ చీకటి పాలనకు అద్దం!

మంచిర్యాలలో ఆసుపత్రి గుమ్మం వద్దే నిలిచిన ప్రభుత్వ నిర్లక్ష్యం




**ప్రజాపక్షం / మంచిర్యాల :** అత్యవసర ఆరోగ్య సేవలకు వెన్నెముకగా నిలవాల్సిన అంబులెన్స్... మంచిర్యాల జిల్లా కేంద్రంలో అంధకారంలో కూరుకుపోయింది. ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన అంబులెన్స్ రాత్రిపూట ప్రయాణాలకు పనికిరాకుండా పోయింది. కనీసం హెడ్‌లైట్లు కూడా వెలగకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ఠగా నిలుస్తోంది. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఈ దారుణ పరిస్థితిపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. బల్బులు కాలిపోయినా, వైర్లు పాడైనా సంబంధిత అధికారులు కనీసం పట్టించుకోకపోవడం అత్యవసర పరిస్థితుల్లో ప్రజల ప్రాణాలను గాల్లో దీపంలా మార్చేస్తోంది.

**బండి ఉంది... సేవల్లేవు.. పేదల పాలిట శాపంగా మారిన అంబులెన్స్**

మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో అంబులెన్స్ ఉందన్న పేరు తప్ప, ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతోందని స్థానికులు మండిపడుతున్నారు. లైట్లు లేవు... రాత్రిపూట బయటికి వెళ్లలేం అని వైద్య సిబ్బంది చేతులెత్తేస్తున్నారు. దీంతో రోగుల బంధువులు ప్రైవేట్ వాహనాల కోసం నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రైవేట్ అంబులెన్స్‌లు అధిక ఛార్జీలు వసూలు చేస్తున్నా, నిస్సహాయ స్థితిలో వాటినే ఆశ్రయించాల్సి వస్తోందని పేదలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లైట్లు పని చేయడం లేదని ఉన్నతాధికారులకు పలుమార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని తెలుస్తుంది.

**కలెక్టర్ పర్యటనలు కాంతులు... సేవలకు చీకటే!**

ప్రతి రెండు వారాలకు ఒకసారి ఆసుపత్రిలో కలెక్టర్ పర్యటనలు, మీడియా ఫోటోలు, ప్రకటనల హడావుడి తప్ప, వాస్తవ పరిస్థితిలో మార్పు లేదని ప్రజలు దుయ్యబడుతున్నారు. అధికారుల చిత్తశుద్ధి లోపించిందని ఈ ఒక్క అంబులెన్స్ ఉదంతం చూస్తే అర్థమవుతోందని ఆసుపత్రికి వచ్చే రోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రిలో రోగులు మరణిస్తే, మృతదేహాల తరలింపునకు కూడా వెలుతురు లేకపోవడం ప్రభుత్వ పాలనకు నిదర్శనంగా నిలుస్తుందని, గర్భిణి అయినా, గుండెపోటు వచ్చిన వృద్ధుడైనా... చీకట్లో వాహనంలో ఎక్కడికి తీసుకెళ్తారు? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

ఈ పరిస్థితి ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిందని, పాలకుల నిర్లక్ష్యం తక్షణమే ఆగాలని జిల్లా ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఏ శాఖ బాధ్యత తీసుకుంటుంది? ఎవరు స్పందిస్తారు? మరమ్మతులు ఎప్పుడు జరుగుతాయి? అని స్థానికులు అడుగుతున్నా, అధికార యంత్రాంగం మౌనమే సమాధానంగా మారుతోంది. ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు కళ్లు తెరిచి, తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని, కేవలం లైట్లు మార్చడం కాకుండా మొత్తం వైద్య సేవలను మెరుగుపరచాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# నల్గొండ గద్దర్‌కు వెలిచాల రాజేందర్‌రావు సన్మానం

యువతలో మరింత స్ఫూర్తి నింపాలని సూచన



**ప్రజాపక్షం/కరీంనగర్ సిటీ:** కలలు, సాహిత్యం, కళాకారులు అంటే వెలిచాల కుటుంబానికి మొదటి నుంచి ఎంతో మమకారం. మాజీ ఎమ్మెల్యే, సీనియర్ కాంగ్రెస్ నేత కీ.శే. వెలిచాల జగపతిరావుకు మొదటి నుంచి వారంటే ఎనలేని అభిమానం. అదే అభిమానాన్ని ఆయన కుమారుడు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్‌రావు కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం నల్గొండ గద్దర్‌గా పేరుగాంచిన ప్రముఖ తెలంగాణ ఉద్యమ గాయకుడు నర్సన్నను హైదరాబాద్‌లోని వెలిచాల రాజేందర్‌రావు స్వగృహానికి అతిథిగా ఆహ్వానించారు. దీంతో తన ఇంటికి వచ్చిన నర్సన్నకు రాజేందర్‌రావు ఆత్మీయంగా శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ మధ్యకాలంలో నర్సన్న యువత గంజాయికి దూరంగా ఉండాలనే ఉద్దేశ్యంతో వద్దురా తమ్మి గంజాయి జోలికి అని పాడిన పాటను గుర్తు చేస్తూ వెలిచాల రాజేందర్‌రావు ప్రత్యేకంగా అభినందించారు. యువత డ్రగ్స్, మత్తు పధార్థాలకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండేలా వారిలో స్ఫూర్తి నింపేలా ఇలాంటి అద్భుతమైన పాటలు మరిన్ని పాడాలని రాజేందర్‌రావు నల్లగొండ గద్దర్‌కు సూచించారు. యువత కష్టపడి చదువుకుని ఆర్థికంగా జీవితంలో నెలదొక్కుకునేలా పాటల ద్వారా వారిని ప్రోత్సహించాలన్నారు. నరసన్న తద్వారా మంచిపేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. నరసన్నతమ కుటుంబానికి మొదటి నుంచి ఎంతో ఆత్మీయుడని, వారి పాటలు తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా మంచి ప్రేరణ కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ఆయన పాటలు అంటే ప్రజల్లో ఎంతో క్రేజ్ ఉందని తెలిపారు. అదే ఒరవడితో రానున్న రోజుల్లోనూ మరిన్ని మంచి పాటలు పాడుతూ సమాజానికి సరికొత్త సందేశాన్ని ఇవ్వాలని కోరారు. రాజేందర్ రావు చేసిన సత్కారంపై నల్లగొండ గద్దర్ నరసన్న ఆనందం వ్యక్తం చేశారు.



# అంకితభావంతో పనిచేసిన టీచర్ రాంరెడ్డి

జిల్లా విద్యాధికారి రాము

**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** ఈ నెల 31న పదవి విరమణ చేయనున్న పోరండ్ల ప్రాథమిక పార్ధానోపాధ్యాయులు ఎన్నం రాంరెడ్డి అకింతభావంతో పనిచేశాడని జగిత్యాల జిల్లా విద్యాశాఖాధికారి కే. రాము అన్నారు. జగిత్యాల జిల్లా డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు, పోరండ్ల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్నం రాంరెడ్డి పదవీ విరమణ అభినందన కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. పదవి విరమణ కార్యక్రమం జగిత్యాలలోని రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో జరుగగా జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ వెళ్లి రాంరెడ్డిని అభినందించారు. జరిగిన సభలోజిల్లా విద్యాధిఖాధికారి కే. రాము ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎన్నం రాంరెడ్డి తన 37 ఏళ్ల సుధీర్ఘ పదవి కాలంలో వృత్తి నిబద్ధతతో పని చేషాడని కొనియాడారు.. డిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సోమయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. లింగారెడ్డి, రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఎం రఘు శంకర్ రెడ్డి, నారాయణ రెడ్డి,జిల్లా కార్యదర్శి నరేందర్,ఉద్యోగ సంఘలా నాయకులు కుటుంబ సభ్యులు,జిల్లా కార్యవర్గం టీచర్లు రాంరెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాల నాయకులు అయిలేనినరేందర్ రావు, వొడ్నాల రాజశేఖర్, మిర్యాల నాగేందర్ రెడ్డి,కందుకూరి రవిబాబు,జగిత్యాల మండల విద్యాధికారి గాయిత్రి,తంగళ్లపెల్లి ఎంపిడిఓ కుందారపు లక్ష్మీనారాయణ,సుధా రాజేందర్, ఎన్నం నర్సింహా రెడ్డి, ముదుగంటి జనార్ధన్ రెడ్డి, బండ భాస్కర్ రెడ్డి,రవీందర్ రావు, శ్రీధర్ రావు, హరిచరణ్ రావు, కిషన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# అనర్హులకు రేషన్ కార్డులు మంజూరు చేస్తే సస్పెండ్ చేస్తాం

ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



**ప్రజాపక్షం/ఎడపల్లి:** గత పదేళ్ల నుంచి ఎదురు చూస్తున్న పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 18నెలల్లో కొత్త రేషన్ కార్డులను ప్రజలకు పంపిణీ చేస్తుందని, అనర్హులకు రేషన్ కార్డులను మంజూరు చేసినట్లు ఫిర్యాదులు వస్తే సంబంధిత అధికారులను సస్పెండ్ చేస్తామని ఎడపల్లి మండలంలో సుమారు వెయ్యి కొత్త రేషన్ కార్డుల కోసం పేదలు దరఖాస్తు చేసుకున్నారని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఎడపల్లి మండలంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన నూతన రేషన్ కార్డుల పంపిణీ, కల్యాణలక్ష్మి , షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని, లబ్ధిదారులకు అందచేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని అన్నారు. గత బిఆర్ఎస్ పదేండ్ల పాలనలో తరువాయి 2లో

# ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్ల కల నెరవేరుతుంది

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెద్ది కుమార్



**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** ప్రజాప్రభుత్వంలోనే ఇందిరమ్మ ఇళ్ల కల నెరవేరుతుందని ఇల్లందకుంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని మర్రివానిపల్లి గ్రామంలో దువ్వాటి శ్రీవాణి పెద్దరాజు, దువ్వాటి శ్రీవాణి చిన్నరాజు సంబంధించిన ఇందిరమ్మ ఇళ్లు ముగ్గు పోసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లందకుంట మండల వ్యాప్తంగా 252 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, ఆ లబ్దిదారులందరూ చాలా సంతోషంగా ఇండ్ల నిర్మాణం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. బేస్‌మెట్ లెవెల్‌కు కట్టిన లబ్దిదారుల ఖాతాల్లో మొదటి బిల్లు సైతం పడిందన్నారు. రెండో విడతకు ప్రభుత్వం సమాయత్తం అవుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడెపు సారంగపాణి, కలాల రాజిరెడ్డి, మర్రి వీరారెడ్డి, మర్రి రాంరెడ్డి, కనుమల్ల సంపత్, కిరణ్, పెండ్యాల తిరుపతి రెడ్డి, జిల్లెల జలేందర్ రెడ్డి, గురియాల వీరన్న, కల్లెం తిరుపతిరెడ్డి, ఓదెలు, లబ్దిదారులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బ్రాండ్ ఫ్యాక్టరీ వస్త్ర దుకాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గంగుల



**ప్రజాపక్షం/కరీంనగర్ సిటీ :** కరీంనగర్ నగరంలో కోర్టు సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన బ్రాండ్ ఫ్యాక్టరీ వస్త్ర దుకాణాన్ని ఆదివారం మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రారంభోత్సవం చేశారు. షాప్ ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యే గంగులకు షాప్ నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేకంగా తయారు చేయించిన గజమాలను వారి మెడలో వేశారు. అనంతరం షోరూంను ప్రారంభించి వస్త్ర ఉత్పత్తులను గురించి నిర్వాహకుల నుంచి అడిగి తెలుసుకున్నారు. హైదరాబాద్‌కు ధీటుగా కరీంనగర్ ప్రజలకు నాణ్యమైన దుస్తులను అందించాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు నగర బిఆర్ఎస్ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, జిల్లా ఒలంపిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నందెల్లి మహిపాల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేని మధు, కరీంనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ యువత ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, బ్రాండ్ ఫ్యాక్టరీ షాప్ నిర్వాహకులు పులి అజయ్ గౌడ్, సత్యపాల్ రెడ్డి, రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# లోలం పంచాయతీ సామాజిక తనిఖీలో అక్రమాలు?

## ప్రజలు లేకున్నా గ్రామసభ పూర్తి..!



**ప్రజాపక్షం/దిలావర్ పూర్ :**మండలంలోని లోలం గ్రామ పంచాయతీలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎం.జీ.ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్) కింద నిర్వహించిన సామాజిక తనిఖీ గ్రామసభ తీవ్ర వివాదాలకు దారితీసింది.ప్రజల భాగస్వామ్యం లేకుండానే,కేవలం కొందరు అధికారులు,పంచాయతీ సిబ్బంది సమక్షంలోనే ఈ తనిఖీ ప్రక్రియను పూర్తి చేయడంపై స్థానికులు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. సామాజిక తనిఖీ గ్రామసభ నిర్వహణకు కనీసం కొన్ని రోజుల ముందుగానే ప్రజలకు సమాచారం అందించాలి. కానీ లోలం పంచాయతీలో, తనిఖీ జరిగిన రోజునే సమాచారం ఇవ్వడం వల్ల గ్రామస్తులు సమావేశానికి హాజరు కాలేకపోయారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామసభలో కనీసం ఐదుగురు గ్రామస్తులు కూడా లేకపోవడం సామాజిక తనిఖీ ఉద్దేశాన్ని పూర్తిగా దెబ్బతీసింది. సామాజిక తనిఖీలో గ్రామ పంచాయతీ కార్మికులు ఐదుగురు, తనిఖీ సిబ్బంది ముగ్గురు,ఒక ఫీల్డ్ అసిస్టెంట్,పంచాయతీ కార్యదర్శి మాత్రమే పాల్గొన్నారు.గ్రామస్తులు లేకపోయినా సామావేశాన్ని కొనసాగించడం విమర్శలకు తావిచ్చింది.పారదర్శకత,జవాబుదారీతనం కోసం ఉద్దేశించిన సామాజిక తనిఖీని కేవలం లాంఛనంగా పూర్తి చేశారని ప్రజలు మండిపడుతున్నారు.

**పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యం, అవినీతి ఆరోపణలు..**

పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యమే లోలంలో అవినీతి పెరగడానికి కారణమని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.రాజకీయ అండ ఉంది,ఎవరు అన్న పట్టించుకోకుండా నేను అన్నది నడుస్తుంది అంటూ కార్యదర్శి వ్యవహరించడం ఆయన బాధ్యతారాహిత్యాన్ని అధికార దుర్వినియోగాన్ని,అధికార దుర్వినియోగాన్ని సూచిస్తోందని విమర్శిస్తున్నారు. ప్రజలు లేనప్పుడు గ్రామసభను వాయిదా వేయకపోవడంపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామస్తులు వస్తే ఉపాధి హామీ పథకంలో జరిగిన అక్రమాలను బయటపెడతారనే భయంతోనే కార్యదర్శి,ఫీల్డ్ అసిస్టెంట్ కలిసి ప్రజలు లేకుండానే తనికీని ముగించారని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఉపాధి హామీ పథకంలో ఇప్పటికే అనేక అక్రమాలు జరగుతున్నాయని ఆరోపణలు ఎదుర్కొంటున్న తరుణంలో,లోలం పంచాయతీలో జరిగిన ఈ సంఘటన ప్రజల్లో మరింత అనుమానాలకు తావిస్తోంది. ఈ వ్యవహారంపై ఉన్న తాధికారులు తక్షణమే విచారణ జరిపి,బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు,డిమాండ్ చేస్తున్నారు.

# హరిహర వీరమల్లు సినిమాలో చిగురుమామిడి వాసులు

## హర్షం వ్యక్తం చేస్తున్న బంధు మిత్రులు, మండల ప్రజలు





**ప్రజాపక్షం/చిగురుమామిడి:** ఇటీవల విడుదలై అన్ని కేంద్రాలలో విజయవంతంగా ప్రదర్శించబడుతున్న హరిహర వీరమల్లు సినిమాలో కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో పూజారులుగా పలువురు భక్తులచే ప్రశంసలందుకుని అందరి మన్ననలు పొందిన శేషం నరసింహచార్యుల ఇద్దరు తనయులు శేషం సుధీర్ చార్యులు, నవీన్ చార్యులు మంచి పాత్రలు పోషించి ఆకట్టుకున్నారు. ఈ సినిమా హుస్నాబాద్ పట్టణంలో హౌస్ ఫుల్ కలెక్షన్లతో ప్రదర్శించబడుతోంది. సుధీర్ ఆచార్యులు, నవీన్ ఆచార్యులు వెండితెరపై కనిపించడంతో తన తోటి స్నేహితులు, బంధువులు, పవన్ కళ్యాణ్ అభిమానులు ఆనందోత్సవాలతో పాటు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇరువురిని పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. భగవంతుడు ఆశీర్వదిస్తే మరిన్ని సినిమాల్లో నటిస్తామని వారు తెలియజేశారు. ఈ సినిమాలో అవకాశం కల్పించిన నిర్మాతలకు, పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అబ్దుల్ కలాం ఆశయ సాధనకు కృషి



**ప్రజాపక్షం / చందుర్తి :** భారత మిస్సైల్ మ్యాన్ , మాజీ రాష్ట్రపతి ఏపిజే అబ్దుల్ కలాం ఆశయ సాధనకు యువత కృషి చేయాలని మండల రైతు సంక్షేమ సం ఘం మాజీ అధ్యక్షుడు చిలుక పెంటయ్య అన్నారు. అబ్దుల్ కలాం 10వ వర్ధంతి సందర్భంగా స్థానిక అమరవీరుల స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.నిరు పేద కుటుంబంలో పుట్టి ప్రపంచం గర్వించదగ్గ శాస్త్రవేత్తగా ఎదిగిన ఆ మహనీయుడు మన మధ్య లేకపోవడం తీరని లోటు అన్నారు. భారత కీర్తీ పతాకాన్ని ప్రపంచ పటంలో రెపరెపలాడించిన అబ్దుల్ కలాం ని స్ఫూర్తిగా తీసుకొని యువత ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో మర్రి రాములు, రవీంధర్ రెడ్డి, లింగంపెల్లి రాములు, బత్తుల వంశీ,శ్రవణ్. అక్కనపెల్లి రాజేందర్, మర్రి చిన్న రాములు, లక్కర్సు రాజేశం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణమాస సందడికి సోమేశ్వర ఆలయం ముస్తాబు




**ప్రజాపక్షం / మల్లాపూర్:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా పేరొందిన శ్రీ కనక సోమేశ్వర కొండపై ఉన్న ఆలయం శ్రావణమాస సందడికి సర్వాంగా సుందరంగా ముస్తాబైంది. శ్రావణ మాస మొదటి సోమవారం నుండి ఐదు వారాల పాటు భక్తులుపెద్ద మొత్తంలో వచ్చి స్వామివారి దర్శించుకోవడంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కొండపై ఏర్పాట్లను చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ సంఘ గంగారాజం తెలిపారు. కావున స్వామివారిని దర్శించుకున్న భక్తులకు కొండ కింద దాతల సహకారంతో ప్రతి సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ప్రకటన ద్వారా తెలిపారు.

# జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య



**ప్రజాపక్షం/చొప్పదండి:**చొప్పదండి పట్టణంలోని సంతోష్ నగర్‌కు చెందిన ఎనగందుల లక్ష్మణ్(65) అనారోగ్య సమస్యల కారణంగా జీవితంపై విరక్తి చెంది తన ఇంట్లో శనివారం రాత్రి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇట్టి విషయంపై మృతుని బార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చొప్పదండి ఎస్ఐ నరేష్ రెడ్డి తెలిపారు.

# అనర్హులకు రేషన్ కార్డులు మంజూరు చేస్తే సస్పెండ్ చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఒక్క రేషన్ కార్డు కూడ ఇవ్వలేదని, తామొచ్చిన 18నెలల్లోనే రాష్ట్రంలో పేదలకు రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించిందని అన్నారు. ఇది నిరంతరం కొనసాగే పక్రియ అని అన్నారు. అలాగే నూతన తమ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని ఇప్పటి వరకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నామన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్ది అన్ని సౌకర్యాలు కల్పించడంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని తెలిపారు. జిల్లాలో ఆయిల్ ఫాం ఫ్యాక్టరీని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని, ఆయిల్ ఫాం సాగుకు రైతులు ముందుకు రావాలని కోరారు. ఆయిల్ ఫాం సాగులో ఒక ఎకరానికి లక్షన్నర ఆదాయం వస్తుందని, జిల్లాలో ఏడు వేల ఎకరాల్లో ఆయిల్ ఫాం సాగు చేయడం జరుగుతుందన్నారు. రైతులు బాగుంటేనే దేశం గాని రాష్ట్రం గాని బాగుంటుందని తమ ప్రభుత్వం నమ్ముతుందని, తమ ప్రభుత్వం రైతుల పక్షపాతి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, సబ్ కలెక్టర్ వికాస్ మహతో, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, గంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పులి శ్రీనివాస్, మల్కారెడ్డి, నారాయణ, రజిత యాదవ్, తహసీల్దార్ దత్తాత్రి, కాంగ్రెస్ నాయకులు ఈరంటి లింగం తదితరులు ఉన్నారు.

# ఫోటో గ్రాఫర్ కుటుంబానికి ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని రాపల్లి గ్రామానికి చెందిన వీరబత్తిని శ్రీనివాస్ ఇటీవల మరణించగా ,ఆదివారం గొల్లపల్లి మండలం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ సంఘ సభ్యులు శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు .అనంతరం మండలం ఫోటో వీడియో గ్రాఫర్ అసోసియేషన్ తరపున మృతుడి భార్యకి ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ,మండల అధ్యక్షులు పొనగంటి రత్నం ,ప్రధాన కార్యదర్శి సజ్జనపు జనార్ధన్,క్యాషియర్ బోడిగె గంగాధర్ ,సహాయ కార్యదర్శి అల్లె ప్రవీణ్ ,సంఘ సభ్యులు నీలం లక్ష్మీనారాయణ,కడమండ గంగన్న ,చిర్ర సత్యం,కోదాడి లింగమూర్తి ,ఆది రాంప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## సన్నాహక సమావేశం



**ప్రజాపక్షం/సారగంపూర్:** జగిత్యాల జిల్లా సారంగపూర్ మండలం బట్టపెల్లి , పోతారం గ్రామాల ఎంపీటీసి పరిధిలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల గురించి సన్నాహాక సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షు తేలు రాజు మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో అందరు ఐక్యతగా ఉండి కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగడుతూ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని మరియు ఎన్నికలకు సిద్దంగా ఉండాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ సాగి సత్యంరావు, మాజీ సర్పంచ్‌లు విజయరంగారావు, బైరి మల్లేశం, గుర్రపు స్వామి, గ్రామ అధ్యక్షులు కోల శ్రీను, నాయకులు లింగం, మల్లేషం, అల్లెపు రాజయ్య, బోదాసు నర్సింగం, గుర్రం రవి, మల్యాల గంగారెడ్డి, ప్రకాష్, యూత్ నాయకుడు మధు తదితరులు పాల్గొన్నారు

## ఆగస్టు 10న అవగాహన

**ప్రజాపక్షం/కోరుట్ల :** భారత రాజ్యాంగం దాని పూర్వాపరాలు అనే అంశంపై కోరుట్లలో ఆగష్టు 10న సినారె కళాభవన్‌లో జగిత్యాల జిల్లా స్థాయి అవగాహన సదస్సును ఏర్పాటు చేసినట్లు దాన్ని విజయవంతం చేయాలని వామపక్ష, పూలే అంబేద్కర్, మైనారిటీ ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం సి ప్రభాకర్ భవన్‌లో జరిగిన సన్నాహాక సమావేశంలో సదస్సు నిర్వాహకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కాపాడుకోవడంతో పాటు దాని ఫలాలు అన్ని వర్గాలకు అందాలని మరియు విద్యార్థి దశ నుండే రాజ్యాంగపై అవగాహన పెంచాలంటే విద్యార్థుల పాఠ్యపుస్తాకాల్లో రాజ్యాంగాన్ని చేర్పించాలనే ప్రధాన లక్ష్యంతో ఈ జిల్లా సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, రైతులు, కార్మికులు, మహిళలు, మేధావులు పెద్ద సంఖ్యలో హాజరై సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహణ కమిటీ నాయకులు చిన్న విశ్వనాథం, డాక్టర్ పేట భాస్కర్, సుతారి రాములు, చింత భూమేశ్వర్, ఎండి ఇలాయిస్ ఖాన్, రాసకొండ పెద్ద దేవయ్య, బెజ్జారపు ప్రేమ్ సాగర్, వెల్పుల ప్రమోద్, కాయితి శంకర్, కుంసం శంకర్, ఎల్ల పోశయ్య, ఎండి సమీర్, గని, బండ్ల గంగాధర్, రాజం తదితరులు పాల్గొన్నారు

## తదియ పర్వదినాన ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:** శ్రావణమాసం శుక్ల పక్ష, తదియ పర్వదినం సందర్బంగాశ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ప్రత్యేక పల్లకి సేవ కార్యక్రమం చేపట్టారు. ఆదివారం సూర్యభగవానుని ప్రత్యేక దినం సూర్యునికి పవిత్రమైన రోజుగా భావిస్తారు. ఈ సందర్బంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ చైర్మన్ వడ్లగట్ట రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ వోడ్నాల శ్రీనివాస్, మేనేజింగ్ ట్రస్టు గట్టు రాజేంధర్, ధర్మకర్త భారతాల రాజసాగర్, పెద్ది శ్రీనివాస్, రమేష్, రాజేష్, అర్చకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## గంగు ఉపేంద్ర శర్మపై అనుచిత వ్యాఖ్యలు తగదు



**ప్రజాపక్షం/చొప్పదండి:** అర్చక సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం పనిచేసే గంగు ఉపేంద్ర శర్మపై అనుచిత వ్యాఖ్యలు తగదని అర్చక ఉద్యోగ వెల్ఫేర్ బోర్డు సభ్యుడు జక్కాపురం నారాయణ స్వామి అన్నారు. రాష్ట్ర డిడిఎన్ ఉపాధ్యక్షుడు సింహాచలం ప్రభాకర చార్యులు కరీంనగర్ జిల్లా దూప దీప నైవేద్య సంఘం అధ్యక్షుడు నాగరాజు సంపత్ కుమార చార్యులతో కలిసి ఆదివారం స్థానిక విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్ర అర్చక సమాఖ్య వ్యవస్థాపకుడు గంగు ఉపేంద్రశర్మపై టి.వెంకటాద్రి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. డిడిఎన్ అర్చకుల గౌరవ వేతనం రూ.2500 నుంచి 6 వేల పెంపు చేసిన ఘనత అర్చక సమాఖ్య పెద్దలకే చెందుతుందని గుర్తు చేశారు. అందుకు సంబంధించిన జీవోలో అర్చక సమాఖ్య పెద్దల అభ్యర్థన మేరకే అని జీవోలో ఉందన్నారు. మాజీ సిఎం బ్రాహ్మణ పరిషత్ భవన ప్రారంభోత్సవానికి వచ్చిన సంధర్బంలో గంగు ఉపేంద్ర శర్మ విజ్ఞప్తి మేరకే పదివేల రూపాయల పెంపు ప్రకటన మంజూరు చేయడం జరిగిందన్నారు. వెంకటాద్రి లేనిపోని ఆరోపణలు చేస్తూ అర్చకులను మభ్యపెడుతున్నారన్నారు. ఇటీవల చేసిన యాగానికి కరీంనగర్ జిల్లా నుంచి ఏ మండలం నుంచి ఎన్ని రూపాయలు యాగం కొరకు పంపించారో మండలాల వారీగా వివరాలను బహిరంగ పరచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సెలక్షన్ కమిటీ సభ్యులు సింహాచలం మురళీధర స్వామి, చొప్పదండి మండల అధ్యక్షుడు బైరి కృష్ణమూర్తి స్వామి, అర్చకులు జనగామ సత్యనారాయణ, బైరి వెంకటస్వామి, తిరునహరి శ్రీనివాసాచార్యులు పాల్గొన్నారు.

## నేడు ఉచిత వైద్య శిబిరం



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** నేడు లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో మండలంలోని గర్రెపల్లి గ్రామంలో ఉచిత నేత్ర వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు లైన్స్ క్లబ్ సుల్తానాబాద్ అధ్యక్షులు జూపల్లి తిరుమల రావు తెలిపారు.గర్రెపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో నేత్ర వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు స్థానిక ప్రజలే కాక చుట్టుపక్కల గ్రామాల ప్రజలు నేత్ర వైద్య శిబిరాన్ని సద్వినియోగపరచుకోవాలని తిరుమల్ రావు పిలుపునిచ్చారు. రేకుర్తి ఆసుపత్రి కరీంనగర్ వారి సౌజన్యంతో నిరుపేదలకు కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని,ఆపరేషన్ అవసరం ఉన్నవారికి ఉచితంగానే ఆపరేషన్ చేపించడం జరుగుతుందని తిరుమల్ రావు తెలిపారు. వైద్య శిబిరానికి అవసరమైన ఏర్పాట్లను క్లబ్ ప్రతినిధులు సుధీర్ రావు, పూసాల సాంబమూర్తి, సతీష్ పర్యవేక్షించినట్లు క్లబ్ అధ్యక్షులు తిరుమల్ రావు తెలిపారు.

## మానవత్వాన్ని చాటిన సహచర మున్సిపల్ కార్మికులు



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** తమ తోటి మున్సిపల్ కార్మికుడు మృతిచెందగా సహచర మున్సిపల్ కార్మికులు దహన సంస్కారాలకు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వాన్ని చాటారు. సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ కార్మికుడిగా పనిచేస్తున్న మామిడిపల్లి ప్రవీణ్ కటిక నిరుపేద కుటుంబస్తుడు.అప్పుల బాధలతో కుట్టుమిటలాడుతున్న ప్రవీణ్ శనివారం మనస్థాపం చెంది ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తమ తోటి మున్సిపల్ కార్మికుడు మరణించాడని తెలియగానే చలించిన కార్మికులు దహన సంస్కారాల నిమిత్తం తోటి మున్సిపల్ కార్మికులు, కమిషనర్ అందించిన 10000 రూపాయలు మృతుడి కుటుంబ సభ్యులకు అందించారు. పెద్దపల్లి పట్టణంలోని రంగంపల్లి లోని ప్రవీణ్ నివాసంలో ప్రవీణ్ మృతుదేహానికి నివాళులర్పించి వారి కుటుంబాన్ని ఓదార్చి సంతాపం తెలిపారు. ఇన్ని రోజులు తమతో విధులలో పాల్గొన్న తోటి కార్మికుడు అనే నిజాన్ని నమ్మలేక కన్నీరు మున్నీరుగా విలపించారు. మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, సుల్తానాబాద్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కూకట్ల గోపి,సానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు,ముత్యం వినోద్, పాటు న్సిపల్ సిబ్బంది ఎన్. రాజకుమార్, శ్రావణ్ కుమార్, తోటి సిబ్బంది పలువురు సంతాపం తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమై బిజెపి శక్తి చాటండి



**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్దంగా ఉండాలని, ఎన్నికల్లో బిజెపి శక్తి చాటి చెప్పాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఇల్లందకుంట మండలంలోని శ్రీరాములపల్లిలో ప్రధాని మన్ కీ బాత్ కార్యక్రమాన్ని స్థానిక బూత్ కార్యకర్తలతో కలిసి గంగాడి వీక్షించారు. అనంతరం బిజెపి శ్రేణులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం కోసం అడ్డగోలు వాగ్దానాలు, హామీలు ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను విస్మరించిందన్నారు. అనతి కాలంలోనే తీవ్ర ప్రజా వ్యతిరేకత మూటగట్టుకున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ రేవంత్ రెడ్డిదేనన్నారు. అందుకే త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి దిమ్మతిరిగే చెంపపెట్టు లాంటి ఫలితాలు రాబోతున్నాయని జోస్యం చెప్పారు. ఇల్లందకుంట మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి, ఆకుల రాజేందర్, తూర్పాటి రాజు, ఉప్పుల రమేష్, గుత్తికొండ రాంబాబు, ఇంగ్లె భారతి, తడిగొప్పుల రమేష్, నల్ల లింగారెడ్డి, రావుల విజయ్, మట్ట పవన్, తాళ్ల పాపిరెడ్డి, ఇంగ్లె రమేష్, తిప్పరబోయిన సమ్మయ్య, శీలం సాయి, ప్రసాద్ రెడ్డి, కౌడగాని వనజ, సానవేన శ్రీను, సారయ్య, ఆసాలా సుధాకర్ తదితరులున్నారు.

## కళాకారిణి పుట్టా జానకికి కళా రత్న పురస్కారం

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ టౌన్ : హనుమకొండకు చెందిన కళాకారిణి పుట్టా జానకికి సఫల్ భారతీయ కళా రత్న పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఆదివారం సఫల్ భారత్ పౌండేషన్ ఆద్వర్యంలో హనుమకొండ నయీం నగర్ లోని వాగ్దేవి కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఈ మేరకు కళారత్న పురస్కారాన్ని నిర్వాహకులు అందించారు. పుట్టా జానకి గతంలో తెలంగాణ ప్రజానాట్యమండలి ద్వారా ప్రజలను చైతన్య పరిచే కళారూపాలు ప్రదర్శించడంతో పాటు తెలంగాణ మలిదశ ఉద్యమంలో కళాకారిణిగా తనవంతు పాత్ర పోషించింది. భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం సర్వాయిపేట గ్రామంలో సామాన్య పేద, మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన జానకి చిన్నతనం నుండే వామపక్ష భావజాలం వైపు ఆకర్షితులయ్యారు. సమాజంలో జరుగుతున్న దోపిడీ, పీడనలకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమాల్లో, పేదల కోసం భూపోరాటాలలో పనిచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ కవి, కళాకారులు వల్లంపట్ల నాగేశ్వరరావు హాజరు కాగా సఫల్ భారత్ పౌండేషన్ పౌండర్ పారుపల్లి శ్యాంసుందర్ శారద తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ఆర్ఓబి పనులు పరిశీలన

**ప్రజాపక్షం/కమలాపూర్:** కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సూచన మేరకు ఉప్పల్ ఆర్ఓబి నిర్మాణ పనులను స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి గంగాడి కృష్ణారెడ్డి పరిశీలించారు. రైల్వే అధికారులతో గంగాడి కృష్ణారెడ్డి ఆర్ఓబి నిర్మాణ పనులు ఎప్పటిలోగా పూర్తి చేస్తారనే విషయం పై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చొరవతో ఏళ్ళ తరబడి పెండింగ్ లో ఉన్న ఉప్పల్ ఆర్వోబి పనులకు మోక్షం కలిగిందన్నారు. ఆర్వోబి పనుల్లో కీలక ఘట్టమైన గడ్డర్ల బిగింపు పనులను రైల్వే శాఖ అధికారులు కొద్దిసేపటి క్రితం పూర్తి పూర్తి చేశారని తెలిపారు. ఉప్పల్ ఆర్వోబి పనుల్లో గడ్డర్ల బిగింపు పనులే అత్యంత ముఖ్యమైనవని, ఎందుకంటే ఈ గడ్డర్లు బిగించాలంటే ఆ రైల్వే లైన్ పై వెళ్ళే రైళ్ళ రాకపోకలను 3 నుండి 6 గంటల పాటు నిలిపివేయాల్సి ఉంటుందని వివరించారు. గడ్డర్లకు బిగింపుకు అవసరమైన క్రేన్ రాష్ట్రంలో అందుబాటులో లేకపోవడంతో ఇతర రాష్ట్రాల నుండి తెప్పించారని పేర్కొన్నారు. ఆర్వోబి పనులు స్పీడ్ అప్ చేయాలని ఇటీవల కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ రైల్వే శాఖ అధికారులను పిలిపించుకోని మాట్లాడారని, ప్రజల ఇబ్బందులను సత్వరం పూర్తి చేయాలని బండి ఆదేశించడంతో పనులు త్వరితగతిన పూర్తి చేయడానికి అధికారులు చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట జిల్లా నాయకులు ఆకుల రాజేందర్, మండల అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు కట్కూరి అశోక్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి భూపతి ప్రవీణ్, జిల్లా అధికార ప్రతినిధి తుమ్మ శోభన్ బాబు, మండల నాయకులు భోగి బిక్షపతి, రావుల ఆకాష్, చిట్టి సుందరయ్య, ర్యాకం సుధాకర్, ఐకెపి రవి, మొగిళి, భోగి, వంశీ, తూర్పాటి రాజు పాల్గొన్నారు.

## మన్‌కీ బాత్ కార్యక్రమం

**ప్రజాపక్షం/నర్సంపేట :** భారత ప్రధానిమంత్రి నరేంద్ర మోదీ ప్రతీ నెల చివరి ఆదివారం దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడే మన్ కీ బాత్ 124వ ఎపిసోడ్ కార్యక్రమం భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణం లోని 156 బూత్ లో బిజెపి నాయకులతో కలిసి వీక్షించిన బీజేపీ జిల్లా ప్రచార కార్యదర్శి బాల్నే జగన్ వీక్షించారు. అనంతరం మన్ కీ బాత్ కార్యక్రమంలో భారతదేశ ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ మన దేశ సాఫల్యాల గురించి, మన ప్రజల విజయాల గురించి వివరించారు. భారత యువత క్రీడలలోనైనా, శాస్త్రవిజ్ఞానంలోనైనా, సంస్కృతిలోనైనా, ఎన్నో గొప్ప విజయాలు సాధించడం జరిగిందన్నారు. 2023 ఆగస్టులో చంద్రయాన్3 విజయవంతంగా చంద్రునిపై ల్యాండింగ్ అయిన తర్వాత దేశంలో శాస్త్రవిజ్ఞానం పట్ల, అంతరిక్ష పరిశోధన పట్ల పిల్లల్లో ఆసక్తి ఏర్పడిందని, తాము కూడా అంతరిక్ష యాత్ర చేస్తామని, చంద్రునిపై దిగుతామని, అంతరిక్ష శాస్త్రవేత్తలం అవుతామని చెప్తున్నారు. 21వ శతాబ్ద భారతదేశంలో శాస్త్రవిజ్ఞానం ఓ కొత్త ఉత్సాహంతో ముందుకు సాగుతోంది. వచ్చే నెల ఆగస్టు 23వ తేదీన 'జాతీయ అంతరిక్ష దినోత్సవం' జరుపుకుందామని, వాటిపై మీ సందేహాలు మాకు పంపాలని తెలిపారు. మనందరికీ గర్వం కలిగించే మరొక గొప్ప వార్త యునెస్కో నుండి వచ్చిందన్నారు. 1905 ఆగస్టు 7వ తేదీన మరో విప్లవం ప్రారంభమైంది. స్వదేశీ ఉద్యమం స్థానిక ఉత్పత్తులకు ముఖ్యంగా చేనేతకు కొత్త శక్తినిచ్చింది. దీనికి గుర్తుగా దేశం ప్రతి సంవత్సరం ఆగస్టు 7వ తేదీన జాతీయ చేనేత దినోత్సవం జరుపుకుంటుందన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి నాయకులు పుట్ట రాజు, కనుక గణేష్, మహిళా మోర్చా మాజీ ప్రధాన కార్యదర్శి పుట్ట కవిత, కనుక శారదా, శివ, పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో నేటి నుంచి కొత్త రేషన్ కార్డుల పంపిణీ





**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ :**రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం సిర్పూర్ నియోజకవర్గంలో సోమవారం నుంచి ప్రారంభమవుతోంది. ఆదిలాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు, స్థానిక ఎంఎల్‌సి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు విధిగా పాల్గొనాలని కోరారు. మండలాల వారీగా పంపిణీ తేదీలు, సమయాలను ఆయన వెల్లడిస్తూ, జులై 28 సోమవారం మధ్యాహ్నంసిర్పూర్ మండల రైతు వేదికలో, జులై 30 బుధవారంపెంచికల్‌పేట్ మండల రైతు వేదికలో, అదే రోజు మధ్యాహ్నం బెజ్జూర్ మండల రైతు వేదికలో పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆగస్టు 1 శుక్రవారం చింతలమనేపల్లి మండల రైతు వేదికలో, కౌటాల మండల రైతు వేదికలో రేషన్ కార్డులు అందజేస్తారని తెలిపారు. అలాగే, ఆగస్టు 5 మంగళవారం మధ్యాహ్నం దహెగాం మండల రైతు వేదికలో ఈ కార్యక్రమం కొనసాగుతుందని, కాగజ్‌నగర్ మండల కేంద్రంలో మంత్రి జూపల్లి కృష్ణారావు సమీక్షలో ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంఎల్‌సి ఈ సందర్భంగా వివరించారు.

**మందమర్రి:**పేదల జీవితాలలో భరోసా కలిగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టింది అని ఎంపిడిఒ రాజేశ్వర్ తెలిపారు. ఆదివారం మంచిర్యాల జిల్లా మందమర్రి మండలంలోని పొన్నారం గ్రామంలో జరిగిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మంత్రి వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు అందజేశారు.ప్రభుత్వం సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టి, గ్రామ స్థాయిలోనే సాయం అందించేందుకు పని చేస్తోంద ని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కా ర్యదర్శి హరీష్, రేషన్ డీలర్ బి. లింగయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ ఈద లింగయ్య, కారోబార్ భానుచందర్ పాల్గొన్నారు.

**తాండూర్ :**తాండూర్ మండలంలో నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను నేడు సోమవారం ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యేవినోద్ వెంకటస్వామి లబ్ధిదారులకు అందించనున్నారని తహసీల్దార్ జ్యోత్స్న తెలిపారు. మండల కేంద్రంలోని కిష్టంపేట రైతు వేదికలో జరిగే ఈ కార్యక్రమానికి లబ్ధిదారులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె కోరారు. రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకొని మంజూరు పొందిన 472 మంది లబ్ధిదారులకు ఈ సందర్భంగా కార్డులను పంపిణీ చేయనున్నారు.

# దూపల్లి గేటు,రెంజల్ రహదారిపై ప్రమాదాల గుబులు

## గుంతలమయం రోడ్డుతో వాహనాదాలకు అవస్థలు



**ప్రజాపక్షం/ఎడపల్లి:**ఎడపల్లి మండలంలోని దూపల్లి గేట్ నుంచి రెంజల్ వెళ్లే ప్రధాన రహదారి ప్రస్తుతం వాహనదారులకు ప్రాణసంకటంగా మారింది. ముఖ్యంగా ఇటీవల కాలంలో ఈ రోడ్డుపై ఏర్పడిన భారీ గుంతలు ద్విచక్ర వాహనదారులకు నిత్యం ప్రమాదకరంగా పరిణమిస్తున్నాయి. గుంతలను తప్పించుకునే ప్రయత్నంలో లేదా వాటిలో పడి అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, దీని వల్ల వాహనదారులకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజు పనులకు వెళ్లి రాత్రి పది, పదకొండు గంటలకు తిరిగి వచ్చే ఉద్యోగులు, కూలీలు ఈ రోడ్డుపై ప్రయాణించడానికి భయపడుతున్నారు. చీకట్లో గుంతలు కనిపించక తరచుగా ప్రమాదాల బారిన పడుతున్నామని వారు వాపోతున్నారు. ఈ రహదారి గుంతలమయంగా మారడంతో ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాలు కూడా తీవ్రంగా దెబ్బతింటున్నాయని వాహనదారులు చెబుతున్నారు. ఈ రోడ్డు మీదుగానే రెంజల్ మండల ఎమ్మార్వో కార్యాలయానికి అధికారులు రాకపోకలు సాగిస్తున్నప్పటికీ, రోడ్డు దుస్థితిపై ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ నాయకులు, ప్రస్తుత అధికారులు తక్షణమే స్పందించి రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చివేసి, రహదారిని మరమ్మతు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. వాహనదారులు సురక్షితంగా ప్రయాణించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ సమస్యపై అధికారులు త్వరితగతిన స్పందించి ప్రమాదాలను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

# ఇంటింటా గాయత్రి యజ్ఞ కార్యక్రమాలు



**ప్రజాపక్షం/నిజామాబాద్ :**ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో ఇంటింటా గాయత్రి యజ్ఞ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అధ్యక్షురాలు గుజ్జ రాజేశ్వరి వెల్లడించారు. విశ్వగాయత్రి యజ్ఞ సమితి ఆధ్వర్యంలో శ్రావణమాసం సందర్భంగా ఇంటింటా గాయత్రి యజ్ఞ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం నగరంలోని సాయికృపనగర్‌లోని యెర్రగుంట కృష్ణవేణి వంశీ దంపతుల స్వగృహంలో ఈ యజ్ఞ కార్యక్రమం చేశారు. సుదర్శన ముని పౌరోహిత్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విశ్వగాయత్రి యజ్ఞ సమితి అధ్యక్షురాలు గుజ్జ రాజేశ్వరి మాట్లాడుతూ తమ సమితి ఆధ్వర్యంలో ప్రతియేటా శ్రావణమాసంలో ఇంటింటా గాయత్రి యజ్ఞ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. యజ్ఞంతో కాలుష్య నివారణ జరిగి వాతావరణ శుద్ధి జరుగుతుందన్నారు. చెట్లను నరకడం ప్లాస్టిక్ వాడకటంతో వాటితో ఎన్నో రోగాలు వస్తున్నాయని వాటి నివారణకు యజ్ఞం ఒక మార్గమన్నారు. యజ్ఞంతో ఇంట్లో పరిసరాల్లో రోగక్రిములు నశించటంతో పాటు పవిత్రత ప్రశాంతత లభిస్తుందని రాజేశ్వరి చెప్పారు. కార్యక్రమంలో విశ్వ గాయత్రి, యజ్ఞ సమితి లక్ష్మీ నర్సయ్య, సులోచన పాల్గొన్నారు.

# పంట పొలాల్లో పాములు.. రైతులు జాగ్రత్త...




**ప్రజాపక్షం / నందిపేట్ :**రైతులారా జర జాగ్రత్త... ఎందుకంటే పంట పొలాల్లో, కరెంటు డబ్బాలలో పాములు స్తిరనివాసం ఏర్పాటు చేసుకుంటున్నాయి. రైతులు పొలేరులు అనుకోకుండా కరెంటు డబ్బాలు తెరిచిన, పొలాల్లో నడుచుకుంటు వెళ్లినా ప్రమాదం కొనితెచ్చుకుంటున్నారు. అందుకే పొలేరులు జర జాగ్రత్తగా ఉండాలి. నందిపేట్ మండల కేంద్రంలో పాములు పట్టే మున్నా ఉండడం వల్ల ఇబ్బంది లేదు. ఎప్పుడు పిలిచినా మున్నా వచ్చి పాములు పట్టి చంపకుండా డబ్బాల్లో భద్రపరిచి అటవీ ప్రాంతంలో వదిలేస్తారు. పలు గ్రామాల్లోమున్నా సేవలు చేసి అందరికి సుపరిచితులు. అయినా రైతులు పొలేరులు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరముంది.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : సిపి



**ప్రజాపక్షం/నిజామాబాద్ :**జిల్లా పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాలలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీపీ సాయిచైతన్య సూచించారు. జిల్లావ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో వర్షాలు పడుతున్న నేపథ్యంలో నీటి నిల్వలు లోతట్టు ప్రాంతాలలో వరద ముప్పు ఏర్పడే అవకాశముందని, చెరువులు కింది భాగంలో మత్తడి పోస్తుందని, అటువైపు వెళ్లకుండా దూరంగా ఉండాలన్నా. ప్రజలు ముందు జాగ్రత్తలు పాటించాలని సీపీ సాయిచైతన్య జిల్లా ప్రజలకు సూచించారు. అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకుండా ఉండాలన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్య ఎదురైనా వారు తమ పరిధిలోని సంబంధిత పోలీసులకు లేదా డయల్ 100 కు సమాచారమందించగలరని తెలిపారు. ప్రజల కోసం నిర్విరామంగా కృషి చేయడానికి పోలీసు సిబ్బంది ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నారని సీపీ వెల్లడించారు.

# నేడు జిల్లా కేంద్రానికి షబ్బీర్అలీ, మహేష్ కుమార్‌గౌడ్ రాక





**ప్రజాపక్షం/నిజామాబాద్ :**రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీతో పాటు టిపిసిసిఅధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్‌లు సోమవారం నిజామాబాద్‌కు రానున్నారు. జిల్లా కేంద్రంలోని పలు కార్యక్రమాల్లో వీరిద్దరూ పాల్గొననున్నారు. ఉదయం జిల్లా కేంద్రానికి చేరుకుని ముందుగా బాలాజీ మందిరంలో జరిగే నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారంలో పాల్గొంటారని అనంతరం శంభుని గుడిలో జరిగే నూతన కమిటీ ప్రమాణ స్వీకారంలో పాల్గొని అనంతరం హమాల్‌వాడీలోని సాయిబాబా మందిరంలో కొలువుదీరనున్న నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొంటారు. అక్కడి నుండి రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. ఇందుకు సంబంధించి భారీగా ఏర్పాట్లు చేపట్టారు.

## మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బిజెపి నాయకులు..

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :**నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న మండల అధ్యక్షుల ప్రశిక్షణ తరగతుల కార్యక్రమంలో నరేంద్ర మోదీ 124వ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ఆదివారం బీజేపీ నాయకులు వీక్షించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘటన మంత్రి చంద్రశేఖర్,బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి,ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యేలు రామారావు పటేల్, పా యల్ శంకర్,పాల్వాయి హరీష్,జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రదీప్,శిక్షణ తరగతుల కన్వీనర్ రావుల రాంనాథ్,జిల్లాబిజెపినాయకులు,ఇంచార్జీ లు ,మండల అధ్యక్షులు,పట్టణ,మండల నా యకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నా రు.

## నల్ల పోచమ్మ వార్షిక మహోత్సవం..

**ప్రజాపక్షం/ఖానాపూర్:**ఖానాపూర్ పట్టణంలో గల నల్ల పోచమ్మ నాల్గవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించాం అని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఆదివారం రోజున నిర్వహించిన నాలుగవ వార్షికోత్స వేడుకల్లో అమ్మవారికి నవరసాభిషేకము,మహా గణపతి పూజ,పుణ్యాహవచనం ,పంచ గవ్యప్రాశనం,రక్షాబంధనం,అ ంకురార్పణ,వాస్తు,నవగ్రహ,క్షేత్రపాలక సర్వతోభద్ర మండల స్థాపనము,ప్రధాన కలశ స్థాపనము,అగ్ని ప్రతిష్ట,స్థాపిత దేవత అమ్మవారి మూల మంత్ర హవనము,రుద్ర హోమం పూర్ణాహుతి నిర్వహించడం జరిగిందని,తదనంతరం అన్నదాన ప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఇట్టి వేడుకలకు కానాపురం పట్టణంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ పూజారి ఈశ్వర్ పంతులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కల్వకుంట్ల నారాయణ,సిరిపురం నాగరాజు,కావలి సంతోష్,దాసరి బాపన్న,బిసి రాజన్న,కడికుంట్ల మదిరే సత్యనారాయణ, మేసు రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## భోస్లే నారాయణ్ రావు పటేల్ కలిసిన గుండెగాం గ్రామ బాధితులు..



**ప్రజాపక్షం/బైంసా:**బైంసా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణ రావు పటేల్ బైంసా మండల గుండెగామ గ్రామ ప్రజలు పరిధిలోని పాల్సికర్ రంగారావు ప్రాజెక్టు నిర్మాణం కారణంగా ముంపుకు గురవుతున్న గుండెగాం గ్రామ ప్రజలకు నష్టపరిహారంతో పాటు కేటాయించిన స్థలాలలో శాశ్వత గృహ నిర్మాణం కొరకు నారాయణ రావు పటేల్ కు తమ సమస్యను తెలియపరిచారు.వారికీ సానుకూలంగా స్ప ంది ంచి సీఎం దృష్టికి మీ సమస్యను తీసుకెళ్తానని గ్రామస్థులకు హామీ ఇచ్చారు. గుండెగామ గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## రహదారిపై మూగ జీవాల సంచారం.. ప్రయాణికులకు ప్రాణభయం



**ప్రజాపక్షం / సిర్పూర్ టి :**సిర్పూర్ టౌన్ ప్రధాన ప్రధాన రహదారిపై గోవుల గోతం గిరగిరలాడుతోంది. సిర్పూర్ టౌన్ మధ్యగుండా వెళ్లే హైవేపై రోజూ ఆవులు, ఎడ్ల సంచారం సామాన్యమైపోయింది. వందలాది వాహనాలు పరుగెత్తుతున్నా మధ్యరోడ్డులో నిలబడి ప్రయాణికుల ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయి. ఇప్పటికే అనేక ప్రమాదాలు జరిగినా పరిస్థితి ఉంది. పశువుల యజమానుల నిర్లక్ష్యంపై ప్రజలు మండిపడుతున్నారు. ప్రాణాలు పోతే గాని వీరికి బుద్ధి రాదా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల హెచ్చరికలు వృథా అవుతున్నాయ్. పంచాయతీ కార్యదర్శి తిరుపతి, ఎస్ఐ కమలాకర్ పలు మార్లు హెచ్చరించినా వినిపించుకోవడం లేదు. ఇటీవల బైక్‌పై వెళ్తున్న యువకులు ఆవులను తప్పించబోయి కిందపడిపోయారు. గాయాల పాలయ్యారు. అయినా పశువుల యజమానుల్లో మార్పు లేదు. ఇలాంటివారిని కట్టడి చేసే చట్టాలు లేవా? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత శాఖలు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని, రహదారిపై పశువుల సంచారాన్ని అరికట్టి ప్రజల ప్రాణాలకు భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

## సేవా ధార్మిక్ అవార్డుల కార్యక్రమంలో కోనేరు కోనప్ప



**ప్రజాపక్షం / కాగజ్‌నగర్ :**వరంగల్‌లోని కాళోజీ కళాక్షేత్రంలో లతా రాజా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 19వ సేవా ధార్మిక్ అవార్డుల ప్రదానోత్సవంలో సిర్పూర్ మాజీ సిర్పూర్ శాసన సభ్యులు కోనేరు కోనప్ప పాల్గొన్నారు. భారతదేశంలో నిస్వార్థంగా సేవలు అందిస్తున్న సంస్థలను గుర్తించి ప్రతి సంవత్సరం ఈ అవార్డులను అందజేయడం ఫౌండేషన్ ఆనవాయితీగా వస్తోంది. ఈ వేడుకల్లో భాగంగా లతా రాజా ఫౌండేషన్ ఆహ్వానం మేరకు హాజరైన కోనేరు కోనప్ప చేతుల మీదుగా కర్ణాటక రాష్ట్రంలో నిస్వార్థ సేవలు అందిస్తున్న ఆటో రాజా అనే సమాజ సేవకుడికి బహుమతి ప్రదానం చేసి అభినందనలు తెలిపారు. లతా రాజా ఫౌండేషన్ చేస్తున్న సేవలను ఆయన ఈ సందర్భంగా కొనియాడుతూ, కెకె రాజాకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ డిజిని అంజనేయరెడ్డి కోనేరు కోనప్పను కలుసుకున్నారు. సిర్పూర్‌లో జరిగిన బుద్ధ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న జ్ఞాపకాలను వారు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

## జేత్వాన్ బుద్ధ విహార్‌లో కలాం వర్ధంతి, పద్మా రావు జయంతి



**ప్రజాపక్షం/వాంకిడి :**వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో ఆదివారం మాజీ రాష్ట్రపతి ఎపిజె అబ్దుల్ కలాం 10వ వర్ధంతి, దళిత ఉద్యమ నేత కత్తి పద్మారావు 72వ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా కలాం చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కత్తి పద్మా రావు జయంతి పురస్కరించుకొని మిఠాయి పంపిణీ చేశారు. దేశానికి అబ్దుల్ కలాం చేసిన సేవలు అమోఘం. ఆయన విజ్ఞాన భావన, సమగ్ర అభివృద్ధిపై చూపిన దృష్టి యువతకు ఆదర్శం అని నిర్వాహకులు పేర్కొన్నారు. కత్తి పద్మా రావు జీవితాన్ని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. 1985లో చూరారంల ఊచకోత ఘటనపై చేపట్టిన ఆందోళనతో కేంద్రం ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ యాక్ట్‌ను 1989లో తీసుకురాగలిగారని, అంబేద్కర్ భావజాలం ఆధారంగా ఉద్యమాన్ని మలిచిన గొప్ప నాయకుడు కత్తి పద్మా రావు అని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహుల్కర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ మండల గౌరవ అధ్యక్షుడు జయరాం ఉప్రే, సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షుడు దుర్గం సందీప్, అంబేద్కర్ యువజన సంఘం సంయుక్త కార్యదర్శి రోషన్ ఉప్రే, బౌద్ధ సమాజ్ అధ్యక్షుడు శ్యామ్ రావు లహూజీ దుర్గే, నాయకులు రాజేశ్వర్ ఉప్రే, రాజేంద్ర ప్రసాద్, చునార్కర్ విఠల్, నాగసేన్, మహేష్, జైపాల్, నూతన్, దుర్గం మనోజ్, వెంకట జాడే, అన్నారావు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్రూమ్ ఇండ్ల కేటాయింపులో పేదలకు అన్యాయం

### సిపిఐ(ఎం.ఎల్),న్యూడెమోక్రసీ, ఎంసిపిఐ(యు),బిసిపి డిమాండ్..

**ప్రజాపక్షం/ఖానాపూర్ :**ఖానాపూర్ పట్టణంలో కొమురం భీమ్ చౌరస్తా వద్ద నిర్మించిన డబుల్ బెడ్రూమ్ ఇండ్లలో అన్హారులను తొలగించి అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ కేటాయించాలని ఖానాపూర్ పట్టణంలో లబ్ధిదారులతో కలసి సిపిఐ(ఎం.ఎల్)నూ డెమోక్రసీ ఖానాపూర్ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేష్,ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి అల్లెపు పీటర్,బహుజన కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి పసుపుల వెంకన్న ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో వామపక్ష పార్టీల నాయకులు మాట్లాడుతూ డబల బెడ్రూమ్ ఇండ్ల కేటాయింపులో గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలు జరిగాయని,అనేక సార్లు ఉన్నతాధికారులకు విన్నవించినప్పటికీ ప్రస్తుతం జిల్లా యంత్రాంగం ఇప్పటికే రెండు మూడు దఫాలుగా విచారణ పేరుతో సర్వేలు చేస్తూ ఉంటే కాలయాపన జరుగుతుందని,ఇలా కాలయాపన చేయకుండా గతంలో ఏదైతే లక్కీ డ్రా ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేశారో అందులో కొందరు నిజమైన లబ్ధిదారులకు కేటాయించలేరాని,ఖానాపూర్ పట్టణంలో ఎన్నో సంవత్సరాల నుండి గూడు గుడిసె లేనటువంటి నిరుపేదలకు కేటాయించాల్సింది పోయి కోటీశ్వరులకు కేటాయించడం ఎంత వరకు సమంజసం అని,ఖానాపూర్ పట్టణంలో ఉన్న పేదలకు కేటాయించకుండా ఇతర రాష్ట్రాలకు చెందిన వారికి ఫేక్ అడ్రస్లు సృష్టించి డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఇచ్చారు.గతంలో అధికారుల నిర్లక్ష్యం,తప్పిదాల వల్ల అక్రమాలు జరిగాయని ఆందోళన చేసిన నిరుపేదల పైన అప్పటి ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టడం జరిగింది.ప్రశ్నిస్తే కేసులు పెడతారా..గత రెండు రోజుల నుండి జరుగుతున్న సర్వే సమగ్రంగా విచారణ జరిపి అనర్హులను తొలగించి నిజమైన పేదలకు ఇండ్లు కేటాయించాలని అన్నారు.అర్హులకు న్యాయం జరగకపోతే భవిష్యత్తు కార్యాచరణ చేసి ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం. ఐఎప్టియు జిల్లా ఉపాధ్యక్షుడు దుర్గం లింగన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన



**ప్రజాపక్షం/నిజాంసాగర్:**నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మండల కాంగ్రెస్ పార్టీ సెక్రెటరి సంకు లక్ష్మయ్య ఆదివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్లను మంజూరు చేసిన ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావుకు కృతజ్ఞతలు తెలిపారు. అచ్చంపేట్‌లో సుమారు 40 ఇండ్లను మంజూరు చేసినందుకు సహకరిస్తున్న పిట్లం ఏఎంసీ చైర్మెన్ చీకోటి మనోజ్‌కుమార్‌పటేల్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్‌కు లబ్ధిదారులు, పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంగలి కృష్ణ, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు పోచయ్య, సీనియర్ నాయకులు మంద బలరాం, అంజయ్య, ప రవీణ్, రవీంధర్, గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

## మేషన్ కాలనీలో పందుల విజృంభణ

**ప్రజాపక్షం / సిర్పూర్ (టి) :**సిర్పూర్ (టి) మండలంలోని మేషన్ కాలనీని పందుల బెడద వెంటాడుతోంది. కాలనీలో ఎటు చూసినా పదుల సంఖ్యలో పందులు స్వైర విహారం చేస్తూ, పారిశుద్ధ్యాన్ని పూర్తిగా దెబ్బతీస్తున్నాయి. వర్షాకాలం కావడంతో వీధుల్లో మురుగునీరు నిలిచిపోవడం, ఆ నీటిలో పందులు తిరుగుతూ ఉండటంతో అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కాలనీవాసులు ఇప్పటికే పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ, సమస్యను పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చిన్నపిల్లలు రోడ్లపై ఆడుకుంటున్నప్పుడు పందులు దాడి చేసే ప్రమాదం ఉందని, పందుల నివారణకు తక్షణమే చర్యలు చేపట్టకపోతే ఆందోళన కార్యక్రమాలకు దిగుతామని కాలనీ ప్రజలు స్పష్టం చేస్తున్నారు.

## గ్రీన్ ఇండియా ఛాలెంజ్ 7 వసంతాలు పూర్తి

**ప్రజాపక్షం/దిలావర్ పూర్ :**పర్యావరణ పరిరక్షణకు చేపట్టిన ప్రతిష్టాత్మక గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమం విజయవంతంగా ఏడు వసంతాలు పూర్తి చేసుకుని,ఎనిమిదో వసంతంలోని అడుగు పెట్టింది.ఈ శుభ సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని దిల్వార్పూర్ కాలువ వద్ద గల శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ఆర్ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ సుభాష్‌రావు,బీఆర్ఎస్ దిలార్పూర్ మండల్ కన్వీనర్ చిన్నారెడ్డి,గ్రీన్ ఇండియా ఛాలెంజ్ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రాథోడ్ ఆశోక్,మైనారిటీ సీనియర్ నాయకుడు షేక్ హరూన్ సందీప్ తదితరులు మొక్కలు నాటారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకోని గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌ను ప్రారంభించిన మాజీ ఎంపీ సంతోష్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం ప్రజల్లో విశేష ఆదరణ పొందిందని వారు పేర్కొన్నారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన హరిత హారం కార్యక్రమానికి తోడుగా,హరిత సేన కార్యక్రమం ద్వారా కోట్లాది మొక్కలు నాటబడ్డాయని గుర్తు చేశారు.పర్యావరణ సమతుల్యతకు ప్రతి ఒక్కరూ తమ వంతుగా మొక్కలు నాటి,వాటిని సంరక్షించాలని వారు పిలుపునిచ్చారు.

## దోమల నివారణకు ఫాగింగ్



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :**వర్షాకాలంలో నిర్మల్ పట్టణంలోని పలు కాలనీల్లో దోమల బెడద విపరీతంగా పెరిగిందని జాతీయ మానవ హక్కుల కమిషన్ జిల్లా చైర్మన్ సోఫీ మొహమ్మద్,ఇమ్రాన్ ఆదివారం ఆందోళన వ్యక్తం చేశారు.దోమల వల్ల అనేక వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని హెచ్చరించిన ఆయన,సంబంధిత అధికారులు తక్షణమే ఫాగింగ్ చేయించి,పారిశుధ్య పనులను చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సోఫీ ఇల్యాస్,షరీఫ్,అర్షద్ అలీ,ఇసాక్ అలీ,ఇంతియాజ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదాన సత్రానికి నిధులు ఇప్పిస్తా...

ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి



**ప్రజాపక్షం/నందిపేట్** :నందిపేట్ మండలం లోని కేదారేశ్వర ఆశ్రమంలో నిర్మిస్తున్న నిత్యాన్నదాన సత్రానికి నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు నిధి నుంచి, నాకు వచ్చే నిదుల నుంచి డబ్బులు ఇప్పిస్తానని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడిరాకేష్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం ఆశ్రమంలో అన్నదాన సత్రం భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. సుమారు వేయి మంది భక్తులు ఒకేసారి భోజనం చేయవచ్చని మహారాజ్ మంగి రాములు తెలిపారు. కార్యక్రమంలో ఉత్తర ప్రదేశ్ మహారాజ్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, బసవ లక్ష్మారెడ్డి, ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వినయ్ రెడ్డి పాల్గొన్నారు. స్తానిక బిజెపి నాయకులు నర్సాగౌడ్, నాగ సురేష్, వెల్మల్ నరేందర్ ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

**ప్రజాపక్షం/భీమ్‌గల్** :ఇటీవల గడ్డి కోస్తు ప్రమాదవశాత్తు కరెంటుషాక్ తగిలి మృతి చెందిన భీమ్‌గల్ మండలం రహత్ నగర్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ధరావత్ రాంసింగ కుటుంభాన్ని రాష్ట్ర మినరల డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్,రాష్ట్ర కోఅపరేటివ్ యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి ఆదివారం నాడు వారి కుటుంభ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా వారి కుటంభ సభ్యులకు ప్రగాడ సంతాపం తెలిపారు.వారి కుటుంభానికి అండగా ఉంటామని తెలిపారు.వీరి వెంట పార్టీ మండల అధ్యక్షుడు స్వామి,పట్టణ అధ్యక్షుడు నర్సయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్,ఎస్సిసెల్ మండల అధ్యక్షుడు అనంతరావ్,యువజన జిల్లా ఉపాధ్యక్షుడు నాగేంద్రబాబు తదితరలు పాల్గోన్నారు.

## గ్రామం బయట బస్టాప్.. గ్రామాలకు రాని బస్సులు

**ప్రజాపక్షం / నందిపేట్** :ఎక్కడైనా గ్రామాలకు బస్సులు వచ్చి పోతుంటాయి. కానీ నందిపేట్ మండలంలోని వెల్మల్ గ్రామానికి ఆర్‌టిసి బస్సులు రావు. అరకిలోమీటరు దూరంలో ఉన్న బస్టాప్‌కి వెళ్లి బస్సు ఎక్కాలి. ఇంతకుముందు గ్రామంలోకి బస్సు వచ్చేది. గ్రామస్తులకు ఇబ్బంది ఉండేదికాదు. ప్రస్తుతం ఆర్మూర్ నుంచి వచ్చే బస్సు గ్రామం బయట నుంచే వెళుతుందని గ్రామంలోలపకు వచ్చేలా ఆర్‌టిసి అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## శ్రీరాంసాగర్‌కు పెరిగిన ఇన్‌ఫ్లో

**ప్రజాపక్షం/భీమ్‌గల్** :గత నాలుగు రోజుల నుండి ఎగువన కురుస్తున్న వర్షాలతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో పెరిగింది ఆదివారం నాడు సాయంత్రం వరకు ఇన్‌ఫ్లో52765 క్యూసెక్కులుగా ఉందని ప్రాజెక్టు నీటిమట్టం 80టిఎంసీలు కాగా ప్రస్తుతం 24.237 టిఎంసీలుగా ఉందని ప్రాజెక్టు అధికారలు తెలిపారు.ప్రాజెక్టు నుండి 622 కూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు.

## స్మశాన వాటికలో పాడైపోయిన బోరు మోటార్..

అంత్యక్రియల్లో నీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న మహిళలు..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్** :నిర్మల్ పట్టణంలోని బంగల్ పేట్ స్మశానవాటికలో గత కొన్ని రోజుల క్రితం భారీ ఈదురు గాలులతో కురిసిన వర్షానికి బోరు మోటర్ దెబ్బతిని పాడైపోయింది.పట్టణం లోని పలు వార్డుల్లో ఎవరైనా మృతి చెందితే బంగల్ పేట్ కాలనీలో గల స్మశాన వాటికకి తీసుకువచ్చి అంత్యక్రియలు నిర్వహిస్తుంటారు.కానీ అంత్యక్రియలు పూర్తయిన తర్వాత స్నానం చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు.కానీ ఇక్కడ బోరు మోటారు చెడిపోవడంతో అం త్యక్రియల్లో పాల్గొన్న ప్రజలు స్నానం చేయకుండానే వె నుతిరిగి వెళ్లిపోతున్నారు.కొందరు మాత్రం మున్సిపల్ నుండి వచ్చిన వాటర్ ట్యాంకు ద్వారా స్నానం చేసి వెళ్తున్నారు.స్మశాన వాటిక వద్ద స్నానపు గదులు నిర్మించినప్పటికీ,బోరు మోటారు చెడిపోవడంతో,మున్సిపల్ నుండి వ చ్చిన వాహనం ద్వారా రోడ్డుపై స్నానం చేయడానికి మ హిళల కు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఇప్పటికైనా మున్సిప ల్ అధికారులు స్పందించి బంగల్‌పేట్ స్మశాన వాటికలో నిస్నానపు గదుల వద్ద ఉన్న బోరు మోటర్ ను బాగు చేయాలని పలు కాలనీల ప్రజలు వేడుకుంటున్నారు. అలాగే ఆప్రాంతంలోవందల వాహనాలు రాకపోక లు సాగిస్తున్నప్పటికీ వీధిలైట్లు సరిగా లేక చిమ్మ చీకట్లో నే వెళ్లడం జరుగుతుందని కాలనీల ప్రజలు ఆరోపిస్తున్నా రు.

## దీక్ష కళాశాలలో విజయానికి బాటలు

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్** :నిర్మల్ పట్టణంలోని తిరుమల గార్డెన్స్‌లో దీక్ష జూనియర్ కళాశాల ప్రారంభోత్సవం అట్టహాసంగా జరిగింది.విద్యార్థుల్లో నూతనోత్సాహాన్ని నింపిన ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమం ఆరంభానికి ముందు,డైరెక్టర్లు ప్రమోద్ రావు,శంకర్‌తో కలిసి ప్రిన్సిపాల్ సరస్వతి మాత విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసి,జ్యోతి వెలిగించారు.విద్యార్థుల కేరింతలతో కార్యక్రమం ఉత్సాహంగా మొదలైంది.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు,తరగతి గదిలో నేర్చుకున్న విషయాలను ఎప్పటికప్పుడు సాధన చేయడం ద్వారా వివిధ రకాల పరీక్షలలో ప్రతిభను చాటి,గొప్ప విజయాలు సాధించాలని ఆయన పిలుపునిచ్చారు.చదువుతో పాటు ఒత్తిడిని తగ్గించుకోవడానికి,ఏకాగ్రతను పెంచుకోవడానికి ఏకాగ్రతను పెంచుకోవడానికి సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం ఎంతైనా అవసరమని సూచించారు.మన దేశ విద్యా విధానానికి ప్రపంచవ్యాప్తంగా అపారమైన ఆదరణ ఉందని,కాబట్టి ప్రతి ఒక్కరూ చదువును ఎంచుకొని అత్యుత్తమ జీవితాన్ని పొందాలని తెలియజేశారు.ఇటీవల అద్భుతమైన మార్కులను సాధించి,ఉన్నత విద్యా సంస్థల్లో సీట్లను సాధించబోతున్న విద్యార్థులను అభినందించారు.వారికి సహకరిస్తున్న తల్లిదండ్రులకు,అధ్యాపకులకు ప్రిన్సిపాల్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఇంటర్మీడియట్ పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను,వారిని తీర్చిదిద్దిన తల్లిదండ్రులను కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు ప్రమోద్ రావు,శంకర్,అధ్యాపకులు,విద్యార్థులు,వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యంలో పాల్గొన్నారు.

## జెసిఐ శిక్షణ శిబిరానికి తేజస్వీ తిరునగిరి

**ప్రజాపక్షం/నిజామాబాద్**:జెసిఐశిక్షణ శిబిరానికి తేజస్వి తిరునగిరి తెలిపారు. ఈనెల 25 నుండి 27 వరకు హైదరాబాద్‌లో జోన్ 12, హైదరాబాద్ నవవారి ఆధ్వర్యంలో నిర్వహించిన జెసిఐ స్పీచ్ క్రాఫ్ట్ 2.0 శిక్షణ శిబిరానికి తేజస్వీ తిరునగిరి హాజరయ్యారని జెసిఐలో ట్రేనర్‌గా అవడానికి ఇట్టి శిక్షణ తప్పనిసరి హాజరై ఉండాలని, ఈ శిబిరంలో 30 సభ్యులకు మాత్రమే అనుమతిని ఇవ్వగా నిజామాబాద్‌కు చెందిన తేజస్వీ తిరునగిరి తండ్రి జేసీఐ ఇందూరు పూర్వ అధ్యక్షుడిగా వ్యవహరించారు. ప్రస్తుతం వారు మోటివేషనల్ శిక్షకునిగా సేవలందిస్తున్నారు. తండ్రి బాటలో కూతురు తేజస్వి తిరునగరి ఎంపిక కావటం విశేషం. పైలట్ (ట్రేనర్)గా నేషనల్ ట్రేనర్ డాక్టర్ శివ సత్యనారాయణ, కో పైలట్‌లుగా నేషనల్ ట్రేనర్లు చందన, సత్యవాణి శిక్షణ నైపుణ్యాలను నేర్పిస్తారని తేజస్వి రాసిన 'ది పర్సూట్ ఆఫ్ హ్యాపీనెస్' పుస్తకాన్ని ట్రేనర్లకు అందించినారు. ట్రేనర్లు తేజస్వీని అభినందించినట్లు తెలిపారు.

కార్యక్రమంలో జోన్ 12 అధ్యక్షులు చతుర్వేది, పూర్వ జోన్ అధ్యక్షులుగా డాక్టర్ రవికాంత్, నల్ల సంతోష్, అతిథులుగా, ఉపాధ్యక్షులు సంకీత్ జైన్, జోన్ డైరెక్టర్ (శిక్షణ విభాగం) నార్లపురం రాజు, కార్యక్రమం చైర్మన్ వజ్జ మహేందర్, ట్రేనర్, రఘునందన్, హోస్ట్ అధ్యక్షురాలు స్వప్న, ఆరెల్లి రెండు ఉభయ తెలుగు రాష్ట్రాల సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన



**ప్రజాపక్షం/మోర్తాడ్**:నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని పాలెం గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఆదివారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కమ్మర్‌పల్లి ఏఎంసీ చైర్మన్ పాలెపు నరసయ్య మోర్తాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాల రాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాలెం గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం పూర్తయితే ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆనంద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మహిపాల్, రంజిత్, నవీన్, పాలెం కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 24ఏళ్ల తర్వాత సమ్మేళనమైన పూర్వ విద్యార్థులు



**ప్రజాపక్షం/నిజామాబాద్** :అర్గుల్ ఉన్నత పాఠశాలలో 20012002 లో 10వ తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు 24 సంవత్సరాల తర్వాత ఒక్కటై ఆ పాత మధురాలను చిన్ననాటి చిలిపి జ్ఞాపకాలను పంచుకుని ఆహ్లాదంగా గడిపారు.

## ఫెర్టిలిటీ సెంటర్ ప్రారంభోత్సవానికి హాజరైన డిసిసి అధ్యక్షుడు



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్** :నిర్మల్ జిల్లా కేంద్రంలోని మంచిర్యాల చౌరస్తా ఖానాపూర్ రోడ్డులో దేవిబాయి హాస్పిటల్ లో డాక్టర్ చంద్రిక నూతన ఫర్టిలిటీ (టెస్ట్ ట్యూబ్ బేబీ) సెంటర్,లాప్రోస్కోపిక్ సెంటర్ ప్రారంభోత్సవానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావు ఆదివారం హాజరయ్యారు.ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి హాస్పిటల్ ప్రారంభించారు.డాక్టర్ చంద్రిక,డాక్టర్ అవినాష్ మేనేజ్మెంట్ కు శుభాకాంక్షలు తెలిపారు.సంతానం లేనివారు సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా నిర్మల్ లోనే టెస్ట్ ట్యూబ్ సెంటర్ ను ప్రారంభించడం హర్షనీయమని అన్నారు.ఇందులో నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి,వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్,కాల్వ ఆలయ చైర్మన్ మహేందర్,ఇంజనీర్ సందీప్,అరవింద్,నరేష్ రెడ్డి,లింగన్న,చిరంజీవి,లింగరెడ్డి,నర్సారెడ్డి,సురేష్ తదితరులున్నారు.

## శ్రీశివసాయి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**ప్రజాపక్షం/భీమ్‌గల్**:మెగా వైద్య శిబిరం ద్వారా నిరుపేద రోగులకు లాభం చేకురుతుందని శ్రీ శివసాయి మల్టిస్పెసాలిటి ఆసుపత్రి అధినేత డాక్టర్ సాయికుమార్ అన్నారు.ఆదివారం నాడు ఆసుపత్రి ఆధ్వర్యంలో భీమ్‌గల్ మండలం పురాణీపేట గ్రామంలో మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరాన్ని సాయికుమార ప్రారంభించారు.ఈ సందర్భఃగా ఇయన మాట్లాడుతు ఇసుపత్రి ప్రారంభించిం ఐదు సంవత్సరాలు పూరైన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఇప్పటి వరకు 24 శిబిరాలనునిర్వహించామని అన్నారు.ఈ శిబిరంలో మహిళ,జనరల్,ఎముకలకు సంభందించిన వారికి పరీక్షలను ఉచితంగా నిర్వాహించి మందులను అందజేశారు.ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది రోగులు తమ పేర్లను నమోదు చేసుకోని డాక్టర్లను సంప్రదించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తోట శంకర్,డాక్టర్లు ప్రదీప్తి,అనీల్,జైపాల్,విడిసి సభ్యులు తదితరులు పాల్గోన్నారు.

## పిహెచ్‌డి పట్టాదారులకు సన్మానం




**ప్రజాపక్షం/ఆర్మూర్** :మునిసిపల్ కేంద్రంలోని ప్రెస్‌క్లబ్ భవనంలో డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ యువజన సంఘం ఆర్మూర్ మండల అధ్యక్షులు పింజ సుదర్శన్ ఆధ్వర్యంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అంబేడ్కర్ యువజన అధ్యక్షులు ఇత్వార్ పేట్ లింగన్న పాల్గొన్నారు. అనంతరం పిహెచ్‌డి పట్టాదారులకు స్వామిరావు, డాక్టర్ పులి జయరాజ్‌కు శాలువాతో ఘనంగా సన్మానించారు. వారికి జ్ఞాపకార్థం బోధిసత్వ అంబేడ్కర్ బుద్ద దర్మ మిషన్ గ్రంథాలు అందించారు. ఈ సందర్భంగా పింజా సుదర్శన్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి విద్య ఎంతో దోహదపడుతుందని, పిహెచ్‌డి పట్టాలు సమాజంలో ప్రతి విద్యార్థికి ఆదర్శంగా నిలవాలని, చదివి సమాజాభివృద్ధికి తోడ్పడితే అదే మనం అంబేడ్కర్‌కి ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. అంబేడ్కర్ ఆశయాలను కొనసాగించాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సౌద జైరాజ్, బాల్కొండ నియోజకవర్గం ఇన్చార్జి జిన్నా జనార్ధన్, సందీప్, బండ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.